# మినీ కంటైనర్ ఆర్టీసీ బస్సు డీ 9 మంది గాయాలు

పామూరు ప్రజలకి చేరువ ప్రతినిధి






మినీ కంటైనర్ లారీ ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో 9 మందికి గాయాలయ్యాయి. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.మండలంలోని రావిగుంటపల్లి టోల్ ప్లాజా సమీపంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కంటైనర్ లారీ, ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. పామూరు నుంచి కనిగిరి వస్తున్న ఆర్టిసి బస్సు ప్రమాదానికి గురి కావడంతో 9 మంది ప్రయాణికులకు స్వల్ప గాయాలు కాగా కంటైనర్ లారీ డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి. ఒక్కసారిగా ప్రమాదం జరగడంతో బస్సులో ఉన్న ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. ప్రమాదం జరిగిన సమయంలో ఆర్టీసీ బస్సులో సుమారు 30 మంది ప్రయాణికులు ఉన్నారు. అందరూ సురక్షితంగా ఉండడంతో ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న పోలీసులు ప్రమాదం జరిగిన ప్రదేశానికి చేరుకొని క్షతగాత్రులను కనిగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులు చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# యువత ఉత్తమ లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

– ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి

కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి



యువతరం ఉత్తమ లక్ష్యాలను నిర్దేశించుకుని లక్ష్య సాధన కు వ్యూహాత్మకంగా, ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని కళాశాల ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి గారు అన్నారు. నెల్లూరు జిల్లా యువజన సంక్షేమ శాఖ నేతృత్వంలో శుక్రవారం సాయంత్రం స్థానిక టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా యువజన సంక్షేమ శాఖ సీఈవో .ఏ. నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రపంచ దిశను దశను మార్చే శక్తి యువతరానికి ఉందన్నారు. యువత అన్ని రంగాల్లో ముందుండేలా కృషి చేయాలన్నారు. విద్యార్థులు విద్యావిషయక అంశాలపై పూర్తిగా దృష్టిని సారించాలని, సెల్ఫోన్లకు, టీవీలకు, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతంలనుండి వచ్చిన నిరుపేద విద్యార్థులు అనేకమంది ఐఏఎస్, ఐపీఎస్ లుగా ఎంపిక అవుతున్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా విద్యార్థులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ శాఖ బాధ్యులు, రెడ్ రిబ్బన్ క్లబ్ నోడల్ అధికారిణి సయ్యద్ షాలిమా సుల్తాన, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పొన్నలూరులో క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ



పొన్నలూరు ప్రజలకి చేరువ ప్రతినిధి



పొన్నలూరు ప్రభుత్వ ప్రాథమిక వైద్య కేంద్రం పరిధి లోని పొన్నలూరులోక్యాన్సర్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో పొన్నలూరు వైద్య కేంద్ర సిబ్బంది ఈ ర్యాలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూముందస్తు పరీక్ష – క్యాన్సర్ నుండి రక్ష, చిన్న పరీక్ష – పెద్ద రక్ష, ఇంటి వద్దనే పరీక్ష,ముందుగా గుర్తించ%శీ%డి – క్యాన్సర్ ను తరిమి కొట్ట%శీ%డి,18 సంవత్సరాలు దాటిన ప్రతీ ఒక్కరూ క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకోవాలని నినాదాలు చేశారు. మండలం లోని గ్రామంలలో వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రతీ గృహమును సందర్శించి స్త్రీలకు, పురుషులకు మొత్తం 18 సంవత్సరాలు దాటిన వారికి క్యాన్సర్ స్క్రీనింగ్ చేస్తారని ఈ అవకాశాన్ని మండల ప్రజలువినియోగించుకో వలసిందిగాప్రజల కు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కిరణ్ , డాక్టర్ శ్రీకాంత్ , డాక్టర్ మల్లికార్జునరావు, సిహెచ్ఓ

# కలుషిత నీరు వల్ల అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించిన కనిగిరి ఇంచార్జ్ డాక్టర్ దద్దాల




కనిగిరి : ప్రజలకి చేరువ

మండలం లోని, బడుగులేరు గ్రామంలో స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, మరియు నాయకులతో కలిసి కనిగిరి వైయస్సార్ సిపి ఇంచార్జ్ డా!! దద్దాల నారాయణ యాదవ్ పర్యటించారు. గత నాలుగు రోజులుగా కలుషిత నీరు, వల్ల అనారోగ్యానికి గురై వాంతులు విరోచనాలు , కామెర్లు బారిన పడి చికిత్స చేయించుకుని వచ్చిన విద్యార్థులను కలిసి వారి అనారోగ్యానికి గల కారణాలు , ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని , పలు జాగ్రత్తలు విద్యార్థులకు సూచనలు చేసి అనారోగ్య బారిన పడిన పేద విద్యార్థులకు25000/-రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.ఆ తధనంతరం గ్రామంలో పర్యటించి గ్రామంలోనీ వీధుల పరిశుభ్రతల గురించి స్థానిక ప్రజాప్రతినిధులకు ,ప్రజలకు తెలియజేసి, అక్కడే స్థానికంగా ఉన్న గవర్నమెంట్ హై స్కూల్ వద్దకు వెళ్లి స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి అక్కడి వాతావరణ పరిస్థితులు పరిశీలించి స్కూల్ విద్యార్థులు త్రాగే నీరు ,తినే ఆహార పరిశుభ్రతల గురించి తెలుసుకొని పిల్లలకు నాణ్యమైన నీరు,ఆహారం అందించాలని తెలియజేసారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ప్రభుత్వం వారు తాత్కాలికమైన చర్యలు చేపట్టి వదిలేయకుండా, శాశ్వతమైన పరిష్కారం చూపించి ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా చూడాలని డిమాండ్ చేసిన కనిగిరి వైయస్సార్ సిపి ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి, ఆవుల భాస్కర్, ఎంపీటీసీ పాపనబోయిన కోటమ్మ, సర్పంచ్ వంగేపురం సరలమ్మ, కటికల వెంకటరత్నం ,డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, బత్తుల మాలి, పాపనబోయిన నాగేశ్వరరావు, దాదిరెడ్డి మాలకొండ రెడ్డి, ఉండేల రామిరెడ్డి, పాపనబోయిన నాగరాజు, కాసుల బాలయ్య, బొబ్బూరి పోలయ్య, బలసాని భాస్కర్, మర్రిబోయిన తిమ్మయ్య, ప్రభుదాస్ రెడ్డి చింతలపూడి, రాచగుంట్ల ఆంజనేయులు, మర్రి స్టీఫెన్, బత్తుల బాల గురవయ్య, బలసాని యహెూషువ తదితర నాయకులు పాల్గొన్నారు

# విజన్ యాక్షన్ ప్లాన్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

– స్వర్ణాంధ్ర 2047 విజన్ యాక్షన్ ప్లాన్ అమలకు కృషి చేయాలీ

కందుకూరు ప్రజలకు చేరువ ప్రతినిధి



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్ర సాధన లక్ష్యంగా విజన్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించారని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.కందుకూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఉదయం విజన్ యాక్షన్ ప్లాన్ సెంటర్ ను అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామి రాష్ట్రంగా నిలిపేందుకు రాష్ట్ర అభివృద్ధికి ఏడుపదుల వయసులో కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా కృషి చేస్తున్నారని ఇటువంటి మంచి వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు అందరూ బాగా పనిచేసే 2047 విజన్ యాక్షన్ ప్లాన్ ప్రకారం పనిచేసి కందుకూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గంలోని అన్ని శాఖల వారు సమన్వయంతో పనిచేసి లక్ష సాధనకు చేరువ కావాలన్నారు.ఈ కార్యక్రమంలో కందుకూరు మండల ఎంపిపి ఇంటూరి సుశీల, ఎంపీడీవో రత్న జ్యోతి, యంగ్ ప్రొఫెషనల్ అనిల్ కుమార్ మరియు విజన్ స్టాఫ్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉన్నత పాఠశాల బాలికలకు మార్షల్ ఆర్ట్స్ పై ఉచిత శిక్షణ

– బాలికలకు ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్

చోడవరం ప్రజలకి చేరువ ప్రతినిధి

మహిళల పై జరుగుతున్న దాడులను గుర్తించిన ప్రభుత్వం బాలికలకు ఆత్మరక్షణలో శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికలకు మార్షల్ ఆర్ట్స్ పై శిక్షణ కల్పించే చర్యలు చేపట్టింది. సమగ్ర శిక్ష అబియన్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాణి లక్ష్మీ బాయి.ఆత్మరక్షణ నైపుణ్యం లో బాగంగా గర్ల్స్ సల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రాం అమలు చేస్తోంది.రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో తైక్వాండో, కరాటే, కుంగ్ ఫూ పై ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కస్తూరభ గాందీ పాఠశాల, జూనియర్ కళాశాల లో ఈ శిక్షణా నెల రోజుల పాటు నిర్వహించేందుకు చర్యలు చేపట్టింది. శుక్రవారం అనకాపల్లి జిల్లా సబ్బవరం కెజిబివినుండి కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. యస్ యస్ ఎ, రాజీవ్ విధ్య మిషన్ ( ఆర్ వి యమ్) గర్ల్ చైల్డ్ డవలెఫ్ మెంట్ అదికారి జెమీమా, మండల విద్యా అదికారి రవింద్ర ఈ కార్యక్రమాన్ని ప్రారంబించారు. ముఖ్య అతిథులుగా రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ ఫౌండర్ లక్ష్మి స్వరాజ్యం మేడం,ఒంగోలు రవి మాష్టారు పాల్గొనగా ప్రిన్సిపల్ ఎ మృధులా,విశాఖపట్నం జిల్లా తైక్వాండో




వైస్ ప్రెసిడెంట్, ఉమ్మడి జిల్లా ఇన్ చార్జ్ పల్లం మురళికృష్ణ. జిల్లా ఇన్ చార్జ్ చవల చంద్ర శేఖర్,సబ్బవరం కరాటే మాస్టర్ బి వి అప్పరావు, కూంగ్ ఫూ కోచ్ షేక్ హుషేన్,తులసి రావు, నాగారాజు లు కె జి బి వి సిబ్బంది పాల్గొన్నారు.

# సచివాలయంలో మైనింగ్ అధికారులతో సమావేశం

అమరావతి ప్రజలకి చేరువ ప్రతినిధి



అమరావతి సచివాలయంలో మైన్స్ జాయింట్ డైరెక్టర్ డి శ్రీనివాసరావు డిప్యూటీ డైరెక్టర్ జి శ్రీనివాసరావు నిర్వహించిన సమావేశంలో గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. చీమకుర్తి మండలం గ్రానైట్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం అమరావతి సచివాలయంలో మైన్స్ అధికారుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో మైండ్స్ జాయింట్ డైరెక్టర్ డి శ్రీనివాసరావు డిప్యూటీ డైరెక్టర్ జి శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన సమావేశంలో చీమకుర్తి మార్టూరు చిలకలూరిపేట పల్నాడు సంబంధించి అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో పలు అంశాలను మైన్స్ అధికారులు దృష్టికి తీసుకురావడం జరిగింది. ముఖ్యంగాట్రాన్సిట్ ఫామిలీ రద్దు చేయాలనీ.ప్రస్తుతం రా మెటీరియల్ క్యూబిక్ మీటర్ కు అడుగు 350 నుంచి 450 పెంచమన్నారు.బీసీ క్వాలిటీని పరిశీలించమని కోరారు. ప్రస్తుతం మైనింగ్ గవర్నమెంట్ కి ఎంత అమౌంట్ కడుతున్నామో అంతే కట్టగలమని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మండలం తరుపున గ్రానైట్ యూనియన్ అసోసియేషన్ నాయకులు వై.ఎస్. శ్రీనివాసరావు కాట్రగడ్డ రమణయ్య భవాని ప్రసాదు ఆళ్లగడ్డ పార్టీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.